# శ్రీమం విలువ

కరీంనగర్ బస్టాండు ప్రయాణీకుల ప్రాంగణంలో నిల్చున్నాడు ఆనందరావు..."కూలీ–కూలీ అని కేకేసాడు. ఎవరూ విన్నట్టు లేరు. అటు రాలేదు...విసుక్కున్నాడు ఆనందరావు.

„కూలీ–ఏయ్ కూలీ'' గట్టిగా పిలిచాడు. ఈసారి కూడా ఎవరూ అతన్ద గ్గరకు రాలేదు „ఈ కూలి నాకొడుకులగ్గూడ బాగా జామచ్చింది. వినపిం చుకునెటోడే లేడు" గొనుక్కున్నట్టే తనలో తానే అనుకున్నాడు.

''కూలీ-కూలీ చప్పట్లు చరుస్తూ గట్టిగా అరిచాడు.

ఎర్రినెక్కరు, బుషర్ట్ వేసుకొనున్న ఓ యువకుడు ఆనందరావు దగ్గరికొచ్చాడు, అక్కడున్న బియ్యపు సంచిని వీపుకేసుకున్నాడు.

ఏ బస్సుకెళ్లాలి సార్...? అనడిగాడు

''గోదావరిఖని బస్సుకు బస్సు రడీగుంది పై నెయ్యి" అన్నాడు ఆనందరావు ఆ కూలీని తొందర పెడుతూ.

బియ్యపు సంచిని బస్సుపై కెక్కించాడు కూలీ వెంకటేశు.

"డబ్బులియ్యండ్రి సార్.. అని చేయిచాపాడు.

జేబులోంచి రూపాయిబిళ్ళ తీసి వెంకటేశు కిచ్చాడానందరావు— దాన్ని తీసుకుంటూ „ఇంకో రూపాయియ్యండ్రిసార్"అన్నాడు వెంకటేశ్

"ఇంకో రూపాయెందుకు? ఇది చాలు" అని పోబోయాడు ఆనందరావు

„అయితే ఈ రూపాయి కూడా మీరే ఉంచుకోండ్రి„ అని ఆ రూపా యిని ఆనందరావు చేతిలో కుక్కాడు వెంకటేశు.

„ఎంత దూరముందని రెండ్రూపాయలియ్యాలి తీసుకో'' అన్నాడు ఆనందరావు.

''అక్కన్నుంచి బస్సుకాడికి తేవడానికి రూపాయి. పైన వేయటా నికి రూపాయి...నేనేమెక్కొ అడిగాను సార్?''

"ఇరవై గజాలన్న దూరం లేదు - ఈ దూరానికి రూపాయా—? అఠానా తీసుకో. బస్సెక్కిచ్చినందుకు రూపాయి- మొత్తం రూయిన్నర" అని ఇవ్వబోయాడానందరావు.

"అవును సార్...రిక్షా దిగిన దగ్గర్నుంచి బస్సుదగ్గరకు ఇరవై గజాల్లేని మాట నిజమే పదిహేను గజాలుంటెక్కువే. అయినా రూపాయడుగుతున్నా.. ఇది మీకెక్కువనిపిస్తుంది కదా సార్—? అన్నాడు వెంకటేశు నవ్వుతూ. ఆనందరావేం మాట్లాడలేదు.

..మీరేం చేస్తుంటారు సార్? అడిగాడు వెంకటేశ్.

"నీకెందుకు? కలెక్టరాపీసులో క్లర్కు పని అన్నాడానందరావు.

"మీరేమనుకోనంటే మీ జీతమెంతో చెప్పండి సార్?'' వినయంగా అడిగాడు వెంకటేశ్ "పదిహేను వందలు"

'మీరు రోజుకెన్ని పేజీలు రాస్తుంటారు'? 'ఐదారు పేజీలు"

''అంటే రోజుకైదారు పేజీల రాత పనికి మీరు యాభై రూపాయలు తీసుకుంటున్నారు. సెలవులు, పండుగ రోజుల్లో పనిచేయకున్నా. పోగా పై ఆదాయం కూడా మీకుంటుంది.—మీ పనికి మీ జీతం తీసుకోవడం సబబే అనిపిస్తుంది. మీరెక్కువ జీతం తీసుకుంటున్నారని నేనడంలేదు. యాభై కిలోల బియ్యాన్ని చెమటలు కారంగ మోస్తే ఒక్క రూపాయివ్వడం మీకు కష్టమనిపిస్తుంది. నేను కార్చిన చెమట విలువ ఒక్క రూపాయి చెయ్యదా సార్''? సూటిగా ప్రశ్నించాడు వెంకటేశు.

ఆనందరావు నోట్నుంటి మాటరాలేదు. జేబులోంచి మరో అర్ద రూపాయి తీసి రెండురూపాయలు వెంకటేశు చేతిలోపెట్టి గబగబా బస్సెక్కాడు...

నేటికథ (ఆంధ్రభూమి) 27-8-88